జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం


## భద్రాద్రి కొత్తగూడెం
ఆదివారం | 15 | ఫిబ్రవరి | 2026 • పేజీలు : 4

## మాజీ ఎమ్మెల్యే గుమ్మడి కు హానరరీ డాక్టరేట్



**ఇల్లందు, ఫిబ్రవరి 14, ప్రజాజ్యోతి:** చెన్నై గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో శనివారం చెన్నై, మైలాపూర్ భారతీయ విద్యా భవన్ లో జరిగిన కార్యక్రమంలో ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య కు నామినేషన్ కమిటీ సభ్యుడు డాక్టర్ గౌని నర్సింహా గౌడ్, గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ జాయింట్ డైరెక్టర్ యండి అరిఫుద్దీన్ లు హానరరీ డాక్టరేట్ అవార్డును అందజేశారు. గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ ద్వారా డాక్టర్ ఆఫ్ సోషల్ సర్వీస్ (ఆనరిస్ కాసా) గౌరవ డాక్టరేట్ అవార్డును ప్రదానం చేసినందుకు డాక్టర్ (ఆనర్స్) గుమ్మడి నర్సయ్య అందజేయడం సంతోషకరమన్నారు. గుమ్మడి నర్సయ్య

మిగతా 2 లో...




# కాంగ్రెస్ - సీపీఐ మళ్లీ దోస్తీ..
## రొటేషన్ ఫార్ములా ఫైనల్

పంచాయితీ, కార్పోరేషన్ ఎన్నికల ముందు టామ్ అండ్ జెర్రి ల గొడవలు పడ్డ కాంగ్రెస్ - సీపీఐ మళ్లీ దోస్తీ కుదుర్చుకున్నాయి. అయితే ఈసారి సాధారణంగా కాకుండా రొటేషన్ ఫార్ములాతో తమ బంధాన్ని తెరపైకి తెచ్చాయి. దీంతో కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల ఫలితాలతో హంగ్ పరిస్థితి ఏర్పడిన తర్వాత నెలకొన్న రాజకీయ ఉత్కంఠకు చివరకు తెరపడింది. హైదరాబాద్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో జరిగిన చర్చల్లో కాంగ్రెస్ - సీపీఐలు కలిసి పాలకపక్షంగా ముందుకు వెళ్లాలని తుది నిర్ణయం తీసుకున్నాయి. దీంతో రెండు రోజులుగా సాగిన లెక్కలు, అంచనాలు, గుసగుసలకు ముగింపు పలుకుతూ 'రొటేషన్ ఫార్ములా' కి గ్రీన్ సిగ్నల్ లభించింది.

- హంగ్ ఫలితాల తర్వాత హైదరాబాద్ లో కీలక చర్చలు
- సీఎం సమక్షంలో కాంగ్రెస్ - సీపీఐ ఒప్పందం
- రెండున్నరేళ్లు సీపీఐ మేయర్.. తరువాత కాంగ్రెస్
- డిప్యూటీ మేయర్ పదవి కూడా రొటేషన్..
- ఎన్నికల విమర్శల నుంచి అధికార భాగస్వామ్యానికి మలుపు

● భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రజాజ్యోతి

### విద్యుత్ కళాభారతిలో ప్రారంభమైన
## జిల్లా స్థాయి ఫుట్బాల్ పోటీలు


- పోటీలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్
- క్రీడల పోటీలకు ప్రభుత్వం సహకరిస్తుంది
- జిల్లా కలెక్టర్



**పాల్వంచ, కొత్తగూడెం కలెక్టరేట్, ఫిబ్రవరి 14, ప్రజాజ్యోతి:** పాల్వంచలోని స్థానిక కేటీపీఎస్ ప్రాంగణంలో గల విద్యుత్ కళాభారతి క్రీడ మైదానంలో జిల్లాస్థాయి ఫుట్బాల్ పోటీలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి, ఈ పోటీలను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, కెటిపిఎస్ ఏడోదశ చీఫ్ ఇంజనీర్ సూర్యనారాయణ లు ప్రారంభించారు. ఈ పోటీలకు జిల్లా నుంచి మణుగూరు, భద్రాచలం, ఇల్లందు, కొత్తగూడెం, ఖమ్మం, చర్ల ,రుద్రంపూర్, పాల్వంచ జట్లు పాల్గొన్నాయి ,రెండు రోజులు పాటు

మిగతా 2 లో...

## పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి శివరాత్రికి ముస్తాబు



**టేకులపల్లి,ఫిబ్రవరి 14, ప్రజాజ్యోతి:** టేకులపల్లి మండల కేంద్రంలోని శ్రీ భవాని శంకర స్వామి సహిత శ్రీ గోవింద మాంబ సమేత పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి దేవాలయం ఫిబ్రవరి 15 ఆదివారం మహా శివరాత్రి పర్వదినానికి విద్యుత్ దీపాల కాంతులతో దేవాలయ కమిటీ ముస్తాఫ్ చేశారు. ఈ సందర్భంగా దేవాలయ ప్రధాన అర్చకులు మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినాన తెల్లవారుజామున నాలుగు గంటల నుండి రుద్రాభిషేకములు, 10 గంటల సమయానికి వీరబ్రహ్మేంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవం, రాత్రి 9 గంటల 30 నిమిషాలకు శ్రీ భవాని శంకర స్వామి వారి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవపేతముగా నిర్వహించబడుతుందని ఆయన తెలిపారు. అర్ధరాత్రి 12 గంటలకు లింగోద్భవ కాలంలో రుద్రాభిషేకం జరుగును, ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణ మహోత్సవంలో పాల్గొని కృపా కటాక్షములు పొందగలరని ప్రధాన అర్చకులు, దేవాలయ కమిటీ సభ్యులు కోరారు.

## విద్యుత్ కళాభారతిలో ప్రారంభమైన జిల్లా స్థాయి ఫుట్బాల్ పోటీలు



(మొదటి పేజీ తరువాయి...)

ఈ క్రీడ పోటీలు నిర్వహించనున్నట్లు కళాభారతి ఫుట్బాల్ క్లబ్ నిర్వాహకులు తెలిపారు, ఈ కార్యక్రమంలో ముఖ్య ఆధితులుగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఏడవ దశ చీఫ్ ఇంజనీర్ సూర్యనారాయణ లు లు మాట్లాడుతూ క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుంది అన్నారు, క్రీడలు మానసిక ఉల్లాసం అందిస్తాయని అన్నారు , ఈ కార్యక్రమంలో డివైస్ ఓ పరంధామ రెడ్డి , ఫుట్బాల్ కప్ వ్యవస్థాపకులు సుధాకర్ రాజు , ఎస్సీ సివిల్ యుగపతి, ఆరిఫ్ లు పాల్గొనగా రెండు రోజులపాటు జరిగే పోటీలలో గెలిచిన జట్టుకి ట్రోఫీ తో పాటు నగదును బహుమతి అందించినట్లు తెలిపారు,

## మాజీ ఎమ్మెల్యే గుమ్మడి కు హానరరీ డాక్టరేట్

(మొదటి పేజీ తరువాయి...)



అద్భుతమైన ప్రయాణాన్ని అభినందిస్తున్నామని తెలిపారు. గుమ్మడి నర్సయ్య భవిష్యత్ ప్రయత్నాలన్నింటిలో విజయం సాధించాలని కోరారు. ఇల్లందు నియోజకవర్గానికి ఐదు సార్లు ఎమ్మెల్యే గా గెలిచి సాధారణ జీవితం గడపడం గుమ్మడి నర్సయ్య మంచితనానికి నిదర్శనమన్నారు. గుమ్మడి నర్సయ్య సమగ్రత, ఉద్దేశ్యంతో సమాజానికి సేవ చేయడానికి అతని పని ఇంకా చాలా మందికి ప్రేరణనిస్తుందని పేర్కొన్నారు. నర్సయ్య ప్రస్తుత సమాజానికి ఎంతో స్ఫూర్తిదాయకమని కొనియాడారు.

## నూతన బజాజ్ త్రీ వీలర్ ఆటో షోరూం ప్రారంభం



**ఇల్లందు, ఫిబ్రవరి 14, ప్రజాజ్యోతి:** వంకాయలపాటి రాజేంద్రప్రసాద్ వివిసి అండ్ వీఆర్ఏ చైర్మన్ సూచనల మేరకు ఇల్లందులోని కరెంట్ ఆఫీస్ వద్ద వెంకటరమణ బజాజ్ ఆటో త్రీ వీలర్ షోరూమ్ ను శనివారం ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మా ట్లాడుతూ వినియోగదారులకు త్రీ వీలర్ వాహనాలను అందు బాటులోకి తెచ్చేందుకు బజాజ్ ఆటో షోరూమ్ ను ఇల్లందులో ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో బాలాజీ నగర్ సర్పంచ్ పాయం స్వాతి, బొజ్జాయిగూడెం ఉపసర్పంచ్ అరేం కిరణ్, కాంగ్రెస్ నాయకులు వడియాల చిట్టిబాబు, వరద రాంచందర్, బజాజ్ షోరూమ్ జియం రంజిత్, డిస్ట్రిక్ట్ ఇంచార్జ్ భాస్కర్, బ్రాంచ్ మేనేజర్ రాయకంటి వినోద్, సర్వీస్ జియం రాజ్ కుమార్, సర్వీస్ మేనేజర్ నవీన్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కు విధేయుడిగా.. మండల రాము..!

- కనకన్న ఆదేశిస్తే అమలు చేసే తత్వం
- 2 పర్యాయాలు ఎంపీటీసీగా.. వైస్ ఎంపీపీగా సేవలు
- రెండుసార్లు తన సొంత పంచాయతీ గెలుపులో మార్క్
- గత ఎంపీటీసీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపుకై కృషి
- తాజా గ్రామపంచాయతీ ఎన్నికల్లోనూ అదే కొనసాగింపు
- మున్సిపల్ ఎన్నికల్లోనూ అదే ట్రాక్ రికార్డు
- అభ్యర్థుల ఎంపిక కోసం 24 వార్డుల్లో రహస్య సర్వేలలో కీలక రోల్
- 5వార్డుల గెలుపు కోసం ఎన్నో పన్నాగాలు
- కాంగ్రెస్ గెలుపులోనూ కీలకమే!









**ఇల్లందు, ఫిబ్రవరి 14, ప్రజాజ్యోతి:** ప్రస్తుత రాజకీయాల్లో నాయకుడికి నమ్మిన వ్యక్తిలా ఉండడం చాలా కష్టం..తాను నమ్ముకున్న నాయకుడికి విధేయుడిగా ఉండడం మనం అరుదుగా చూస్తాం.. ముఖ్యంగా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యకు ప్రధాన అనుచరులలో ఒకరైనా మాజీ వైస్ యంపిపి మండల రాము ముందు వరుసలో ఉంటాడనే చెప్పొచ్చు. కోరం కనకన్న ఆదేశిస్తే దానిని తూచా తప్పకుండా అమలు చేసే తత్వం మండల రాము నైజం.. ఎన్నికలు ఏదైనా తనదైనా మార్క్ చూపించడం ఆయన విధేయతకు నిదర్శనం..తన సొంత యంపిటిసి అయిన ఇందిరానగర్ నుంచి 2 పర్యాయాలు గెలిచి ఆ ప్రాంతాన్ని ఎంతో అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర వహించారు. అంతేకాకుండా ఎమ్మెల్యే కోరం కనకయ్య అశీసులతో మండల వైస్ యంపిపి గా కొనసాగాడు. ప్రజలకు ఏ ఆపద వచ్చిన నేనున్నానని వారికీ భరోసా ఇస్తూ అండగా ఉంటూ వాటిని పరిష్కరించడంలో తనదైన ముద్ర వేసుకున్నాడు. చాలా వరకు ప్రజలను వారి కుటుంబ సభ్యులుగా ఆప్యాయంగా పిలుస్తూ వారితో ఎంతో సంతోషంగా ఉండడం మండల రాము కే సొంతం. తన సొంత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 2 సార్లు గెలిపించేందుకు ఎంతో కీలకంగా వ్యవహరించాడు. ప్రస్తుతం జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో తన సొంత పంచాయతీ తో పాటు మరికొన్ని పంచాయతీల విజయం సాధించడంలో తన నైపుణ్యత ఎంతో ఉందనేది వాస్తవం. మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కాక ముందు నుంచే ఇల్లందులోని 24 వార్డులలో అధికార కాంగ్రెస్ పార్టీ టికెట్లను ఎవరిని బరిలో నిలిపితే విజయం సాధిస్తారని క్షేత్రస్థాయిలో ప్రత్యక్షంగా ప్రజల అభిప్రాయాలను రహస్యంగా తెలుసుకొని వాటిని ఎమ్మెల్యే కోరం కనకయ్య దృష్టికి తీసుకెళ్లడం వల్ల మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ కాంగ్రెస్ విజయానికి ఎంతో మేలు చేసింది. ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ప్రకటించినప్పటి నుండి సుమారుగా 5 వార్డులలో తన పన్నాగాలు, వ్యూహాలు, ప్రతిపక్ష పార్టీల ఎత్తుగడలను చిత్తు చేస్తూ ఆ ఐదు వార్డుల గెలుపులో కీరల్ పోషించారు. అదేవిదంగా విదంగా త్వరలో జరగనున్న ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల్లో సైతం తన రాజకీయ చతురతను ప్రదర్శించి మరల అత్యధికంగా గెలిచేలా ముందస్తుగా ప్రణాళికలు సిద్ధం చేసుకునే పనిలో ఉన్నట్లు తెలుస్తుంది. ఏది ఏమైనా రాజకీయాల్లో ఎమ్మెల్యే కు ఇలాంటి అనుచరుడు ఉండడం మాత్రం పార్టీ తో పాటు ఎమ్మెల్యేకు చాలా మంచిదని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# బీసీ కుల వాదం కాదు బీసీ వాదమే



**ఇల్లందు, ఫిబ్రవరి 14, ప్రజాజ్యోతి:** బీసీ కుల వాదం కాదు బీసీ వాదమేనని రాష్ట్ర బీసీ సంఘాల జేఏసీ కన్వీనర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ స్పష్టం చేశారు. శనివారం స్థానిక ఏక్తా హౌస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్ర బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఇల్లందు మున్సిపల్ పరిధిలోని 24 వార్డులలో పాదయాత్ర నిర్వహించడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర బీసీ సంఘాల జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపు మేరకు ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని జనరల్ స్థానాలకు బీసీ, ఎస్టీ, ఎస్సీ, మైనారిటీలకు మద్దతు తెలపడం జరిగిందన్నారు. ఇల్లందులో ఓటర్లు బీసీలను ఎక్కువ శాతం గెలిపించడం సంతోషకరమన్నారు. కొన్ని వార్డులలో బీసీలు పోటీలో ఉన్నప్పటికీ కొన్ని శక్తులు వారిని అనుగదొక్కెందుకు ప్రయత్నాలు చేశారని ఆరోపించారు. కొంత మంది స్వార్థపూరిత రాజకీయాల వల్లనే ఆ రెండు వార్డులలో ప్రచారం నిర్వహించి ప్రజల సహకారంతో వారిని ఓడించడం జరిగిందని తెలిపారు. మున్సిపల్ పోలింగ్ సమయంలో ఎన్నికల విధుల్లో ఉన్న సిఐ ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించాడని ఆరోపించారు. అ ఒక్క వార్డుకు సీఐ ని ఇంచార్జ్ గా నియమించడం ఏమిటని ప్రశ్నించారు. 18 వ వార్డులో వ్యాపారులను ఇబ్బందులకు గురిచేసి గెలవాలని ప్రయత్నాలు చేశారని, వాటిని ఓటర్లు తిప్పికొట్టారన్నారు. బీసీ జేఏసీలో తాను కీలకంగా ఉన్నందునే రాష్ట్ర జేఏసీ చైర్మన్ సూచనల మేరకు ఎన్నికల పోటీ నుండి తప్పుకున్నట్లు తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో మడత వెంకట్ గౌడ్ మద్దతు తెలిపిన వారే గెలవడం సంతోషకరమన్నారు. తాను వైస్ చైర్మన్ అని ప్రకటించుకున్న వ్యక్తిపై స్వతంత్ర అభివృద్ధి గెలవడం జరిగిందని, కబ్జాలు, దందాలు ఉండవద్దనే రెండు వార్డులపై ప్రత్యేక దృష్టి సాధించినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా తాను ఏమీ చేయలేదని, ఆ ఇద్దరు కోసమే పని పనిచేశానని పేర్కొన్నారు. ఇల్లందు మున్సిపల్ చైర్మన్ ను కాంగ్రెస్ పార్టీలో జెండా మోసిన వారికి ఇస్తారా, పార్టీవాదం ఉన్న వారికా, డబ్బు ఉన్న వారికి ఇస్తారోనని ప్రజలు ఆసక్తిగా చూస్తున్నారని తెలిపారు. వార్డులలో ఎవరికి టికెట్ ఇస్తే గెలుస్తారో అని సర్వే చేసినట్లే, చైర్మన్ ఎవరికి ఇస్తే అభివృద్ధి జరుగుతుందో సర్వే చేసి మంచి వ్యక్తులైన వారికే ఇవ్వాలని కోరారు. మున్సిపల్ ఎన్నికల్లో బీసీ వాదానికి అండగా నిలిచిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో ఏక్తా హౌస్ సభ్యులు పాల్గొన్నారు.



పంచాయితి, కార్పోరేషన్ ఎన్నికల ముందు టామ్ అండ్ జెర్రి ల గొడవలు పడ్డ కాంగ్రెస్ - సీపీఐ మళ్లీ దోస్తీ కుదుర్చుకున్నాయి. అయితే ఈసారి సాధారణంగా కాకుండా రొటేషన్ ఫార్ములాతో తమ బంధాన్ని తెరపైకి తెచ్చాయి. దీంతో కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల ఫలితాలతో హంగ్ పరిస్థితి ఏర్పడిన తర్వాత నెలకొన్న రాజకీయ ఉత్కంఠకు చివరకు తెరపడింది. హైదరాబాద్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో జరిగిన చర్చల్లో కాంగ్రెస్ - సీపీఐలు కలిసి పాలకపక్షంగా ముందుకు వెళ్లాలని తుది నిర్ణయం తీసుకున్నాయి. దీంతో రెండు రోజులుగా సాగిన లెక్కలు, అంచనాలు, గుసగుసలకు ముగింపు పలుకుతూ 'రొటేషన్ ఫార్ములా' కి గ్రీన్ సిగ్నల్ లభించింది.

## కాంగ్రెస్ - సీపీఐ

# మళ్లీ దోస్తీ..

## రొటేషన్ ఫార్ములా ఫైనల్

- హంగ్ ఫలితాల తర్వాత హైదరాబాద్ లో కీలక చర్చలు
- సీఎం సమక్షంలో కాంగ్రెస్ - సీపీఐ ఒప్పందం
- రెండున్నరేళ్లు సీపీఐ మేయర్.. తరువాత కాంగ్రెస్
- డిప్యూటీ మేయర్ పదవి కూడా రొటేషన్..
- ఎన్నికల విమర్శల నుంచి అధికార భాగస్వామ్యానికి మలుపు

● భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రజాజ్యోతి

**భద్రాద్రి కొత్తగూడెం, జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి, ప్రజాజ్యోతి :** పంచాయితి, కార్పోరేషన్ ఎన్నికల ముందు టామ్ అండ్ జెర్రి ల గొడవలు పడ్డ కాంగ్రెస్ – సీపీఐ మళ్లీ దోస్తీ కుదుర్చుకున్నాయి. అయితే ఈసారి సాధారణంగా కాకుండా రొటేషన్ ఫార్ములాతో తమ బంధాన్ని తెరపైకి తెచ్చాయి. దీంతో కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల ఫలితాలతో హంగ్ పరిస్థితి ఏర్పడిన తర్వాత నెలకొన్న రాజకీయ ఉత్కంఠకు చివరకు తెరపడింది. హైదరాబాద్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో జరిగిన చర్చల్లో కాంగ్రెస్ – సీపీఐలు కలిసి పాలకపక్షంగా ముందుకు వెళ్లాలని తుది నిర్ణయం తీసుకున్నాయి. దీంతో రెండు రోజులుగా సాగిన లెక్కలు, అంచనాలు, గుసగుసలకు ముగింపు పలుకుతూ 'రొటేషన్ ఫార్ములా' కి గ్రీన్ సిగ్నల్ లభించింది. కొత్తగుడెంలోని 60 డివిజన్లున్న కార్పొరేషన్ లో కాంగ్రెస్ 22, సీపీఐ 22 స్థానాలు సాధించడంతో ఏ పార్టీకి ఇక్కడ స్పష్టమైన మెజార్టీ రాలేదు. దీంతో రెండు రోజుల పాటు మేయర్ పీఠం కోసం ఇరుపార్టీలూ వ్యూహాత్మకంగా కదిలాయి. ఈ నేపథ్యంలో జరిగిన చర్చల్లో అధికార భాగస్వామ్యంపై సూత్రప్రాయ ఒప్పందం కుదిరింది. దాని ప్రకారం తొలి రెండున్నర సంవత్సరాలు సీపీఐ మేయర్ పదవిని చేపడుతుంది. అదే కాలంలో డిప్యూటీ మేయర్ పదవి కాంగ్రెస్ కు దక్కనుంది. తదుపరి రెండున్నర సంవత్సరాలు మేయర్ పదవి కాంగ్రెస్ కు మారగా, డిప్యూటీ మేయర్ బాధ్యతలు సీపీఐకి వస్తాయి. మొత్తం ఐదేళ్ల పదవీ కాలాన్ని ఇరుపార్టీలు సమానంగా పంచుకునే విధంగా ఈ షేరింగ్ ఫార్ములా ఖరారైంది. ఎన్నికల ప్రచారం సమయంలో పరస్పర విమర్శలు, ఘాటైన వ్యాఖ్యలు చేసిన ఈ రెండు పార్టీలు ఇప్పుడు అధికార భాగస్వామ్యంతో ముందుకు రావడం పట్టణ రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. అయితే హంగ్ పరిస్థితిలో వీటికి ప్రత్యామ్నాయాలు పరిమితంగా ఉండటం.. బీజేపీ, బీఆర్ఎస్ లకు సముచిత అంకెలు లేకపోవడంతో ఈ రెండు పార్టీల రాజకీయ అవసరం ఈ నిర్ణయానికి దారి తీసినట్టు విశ్లేషకులు భావిస్తున్నారు. ముఖ్యంగా సింగరేణి ప్రాంత రాజకీయ సమీకరణాలు, పట్టణ పాలనలో స్థిరత్వం అవసరం, కార్పోరేషన్ అభివృద్ధి వంటి అంశాలు కూడా చర్చల్లో ప్రాధాన్యం పొందినట్టు తెలుస్తోంది. అయితే సీపీఐ వర్గాలు ఈ అంశాన్ని పట్టణ ప్రజల తీర్పును గౌరావిస్తున్నే.. తదుపరి అభివృద్ధికై తీసుకున్న నిర్ణయం గా పేర్కొంటున్నాయి. కాంగ్రెస్ నాయకత్వం మాత్రం తమ స్థిరమైన పాలన కోసం బాధ్యతాయుత నిర్ణయం గా వివరిస్తోంది. అంటే ఇరు పార్టీలూ ఈ ఒప్పందాన్ని అధికార దాహం కంటే పరిపాలనా అవసరంగా చూపించే ప్రయత్నం చేస్తున్నాయి. అయినప్పటికీ ఎన్నికల సమయంలో ఒకరిపై ఒకరు చేసిన ఆరోపణలను ప్రజలు మరిచిపోతారా అన్న ప్రశ్న కూడా వినిపిస్తోంది. అయితే ఇక్కడ మేయర్ పీఠం ఎస్టీ జనరల్ కు రిజర్వ్ కావడంతో సీపీఐ తరపున ఎ అభ్యర్థికి ఆ అవకాశం వరిస్తుందో చూడాలి . ఆ విషయంలో తుది నిర్ణయం త్వరలో వెల్లడయ్యే అవకాశం ఉంది. డిప్యూటీ మేయర్ విషయంలో కాంగ్రెస్ లో కూడా అంతర్గత చర్చలు కొనసాగుతున్నాయి. ఇక్కడ మాత్రం సామాజిక సమీకరణాలు, వర్గాల సమతుల్యత, స్థానిక నాయకత్వ బలం వంటి అంశాల ఆధారంగా ఎంపిక జరిగే అవకాశముంది. హంగ్ కార్పొరేషన్ నుంచి పవర్ షేరింగ్ వరకు జరిగిన ఈ పరిణామం కొత్తగూడెం పట్టణ రాజకీయాలకు కొత్త దిశను నిర్దేశించింది. ఇప్పుడు అసలు పరీక్ష పాలనలోనే ఉంది. ఎన్నికల వేళ పోటీగా నిలిచిన రెండు పార్టీలు కలిసి పనిచేయగలవా? రొటేషన్ ఫార్ములా నిజంగా స్థిరత్వాన్ని తీసుకువస్తుందా? అన్నది రాబోయే రోజుల్లో తేలనుంది. ఏదేమైనా కొత్తగూడెంలో ఇక పోటీ రాజకీయాల నుంచి భాగస్వామ్య రాజకీయాలకు మార్పు ప్రారంభమైనట్టే కనిపిస్తోంది.

### మేయర్ పీఠం.. ముగ్గురిలో ఒకరికి

ఒప్పందం ప్రకారం మొదటి రెండున్నరేళ్లు సీపీఐ అభ్యర్థి మేయర్ గా కొనసాగాల్సి ఉంటుంది. అయితే కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ పదవి ఎస్టీ జనరల్ కు రిజర్వ్ కావడంతో సీపీఐలో ఆ సామాజిక వర్గం నుంచి గెలిచిన ఎస్టీ కార్పొరేటర్లు ముగ్గురే ఉన్నారు. అందుకే ఎంపిక ఆ ముగ్గురి మధ్యనే కేంద్రీకృతమైంది. సీపీఐ పార్టీ తరపున 31వ డివిజన్ నుంచి నునావత్ శ్యామల, 52వ డివిజన్ నుంచి బానోత్ కళావతి, 21వ డివిజన్ నుంచి మూడ్ గణేష్ ఉన్నారు. వీరిలో ఒక్కరికే మేయర్ పీఠం దక్కనుంది. అయితే కమ్యూనిస్టు పార్టీలో మహిళా సాధికారతకు ప్రాధాన్యం ఉన్న నేపథ్యంలో మహిళకు అవకాశం ఇవ్వాలన్న ఆలోచన బలంగా ఉన్నట్టుగా పార్టీ వర్గాల్లో చర్చ సాగుతోంది. ఒకవేళ అదే నిజమైతే నునావత్ శ్యామల, బానోత్ కళావతిలో ఒకరికి అదృష్టం వరించే అవకాశం ఉంది. అయితే ప్రస్తుతం పార్టీ అంతర్గత చర్చల్లో బానోత్ కళావతి పేరు కొంత ముందంజలో వినిపిస్తున్నట్టుగా సమాచారం. జిల్లా కేంద్రంలో చురుకుగా పని చేయడం, ఎన్నో ఏళ్లుగా పార్టీతో అనుబంధం కొనసాగించడం, లోకల్ కేడర్ తో సమన్వయం వంటి అంశాలు ఆమెకు అనుకూలంగా ఉన్నాయని చెబుతున్నారు. గతంలో కౌన్సిలర్ గా పోటీ చేసి ఆర్థికంగా నష్టపోయినా వెనక్కి తగ్గకుండా పార్టీతోనే కొనసాగిన ఆమె నేపథ్యం కూడా పార్టీ వర్గాల్లో చర్చకు వస్తోంది. మరోవైపు మూడ్ గణేష్ పేరు కూడా ఈ సమీకరణాల్లో భాగమే. పురుష అభ్యర్థిగా ఆయనకు వేరే కోణంలో మద్దతు ఉందన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. అయితే ఇవన్నీ చర్చల దశలోనే ఉన్నాయి. తుది నిర్ణయం పార్టీ అధిష్ఠానం ప్రకటించిన తర్వాతే స్పష్టత రానుంది. ముగ్గురిలో అదృష్టం ఎవరిని వరించబోతోందన్నది అధికారిక ప్రకటన వరకు వేచి చూడాల్సిందే.



## ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే

♦ -ఎమ్మెల్యేను అభినందించిన సియం



**ఇల్లందు, ఫిబ్రవరి 14, ప్రజా జ్యోతి:** రాష్ట ముఖ్యమంత్రి అనముల రేవంత్ రెడ్డి ని శనివారం హైదరాబాదులో రాష్ట నీటి పారుదల కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు తో కలిసి ఎమ్మెల్యే కోరం కనకయ్య మర్యాద పూర్వకంగా కలిశారు. ఇల్లందు మున్సిపాలిటీలో 24 వార్డులకు గానూ 19 వార్డులలో విజయం సాధించడం పట్ల ఎమ్మెల్యే ను అభినందించారు. రానున్న ఎన్నికల్లో సైతం ఇదే ఒరవడిని కొనసాగించాలని సూచించారు.

## ఎన్నికల్లో ఏకమై నిలిచారు.

♦ ఐక్యతే మన బలం.. కురిసెట్టి నాగబాబు నాయుడు మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షుడు



**అశ్వారావుపేట, ఫిబ్రవరి 14,ప్రజా జ్యోతి :** అశ్వారావుపేట మున్సిపాలిటీకి జరిగిన ఎన్నికలలో మున్నూరు కాపు బిడ్డలంతా ఏకమై నిలిచి ఐక్యత చాటారని మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులు కురిసెట్టి నాగబాబు నాయుడు అన్నారు. శనివారం పత్రికలకు విడుదల చేసిన ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలలో అధికార కాంగ్రెస్ పార్టీ 22 స్థానాల్లో 6 స్థానాలకు మున్నూరు కాపు బిడ్డలను అభ్యర్థులను నిలబెట్టిందని, దానికి అనుగుణంగానే మునూరు కాపు సభ్యులు ఏకమై నిలిచే ఆరుగురు అభ్యర్థులను గెలిపించుకున్నారన్నారు. ఒకటి రెండు చోట్ల ఇరు పార్టీ అభ్యర్థులు మున్నూరుకాపు సంఘానికి చెందిన వారే పోటీ చేసినప్పటికీ వ్యక్తిగత విమర్శలకు పోకుండా సమన్వయంతో వ్యవహరించి పలువురికి ఆదర్శంగా నిలిచారన్నారు. భవిష్యత్ లోను అందరం ఐక్యంగా ఉంటూ ఏకతాటిపై ఉంటూ ఇతరులకు ఆదర్శంగా ఉంటూ ఐక్యతతో ముందుకు సాగుదాం అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాపు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ సంత్ సేవాలల్ జయంతిని విజయవంతం చేయాలి.



**టేకుల పల్లి, ఫిబ్రవరి14, ప్రజా జ్యోతి:** టేకులపల్లి మండలం గోలియా తండా పంచాయతీ లోని ఈ నెల15 న నిర్వహించే బంజారాల గురువు సంత్ శ్రీ సేవాలాల్ మాహా రాజ్ 287 వ జయంతి విజయవంతం చేయాలని ఆలయ నిర్మాణ ధర్మకర్త, సేవాలాల్ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ ఇస్లావత్ నామానాయక్, సేవాలాల్ దేవాలయ చైర్మన్ ఇస్లావత్ సాయి లు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సప్త మాతృకలైన తుల్జా భవాని, మంత్రాల భవాని,సీతలా భవాని,హింగలా మాత, కంకాళి భవాని దోలాంగల్ భవాని, దండి భవాని, మేరా మా ఆశీస్సులతో దివ్య తేజమై వెలిగిన శక్తి పుంజం సంత్ సేవాలాల్ అని తెలిపారు. ఏక్ జాత్, ఏక్ వాత్, ఏక్ సాత్ అనే ఆలోచన తో ప్రజలను కలిపిన సంఘటనా శీలి సేవాలాల్ అని పేర్కొన్నారు. విద్య, ఉద్యోగ, సామాజిక, ఆర్థిక రంగాల్లో అభివృద్ధి సాధించాలని, పూర్వీజులు అందించిన విలువలు, సంప్రదాయం మరిచిపోవద్దని చాటిన మహాత్ముడు సేవాలాల్ అని తెలిపారు. తండ్రి రామావత్ భీమ్ నాయక్,తల్లి ధర్మణి యాదిలకు జన్మించి, ఆది పరాశక్తి అంశగా జాతి జనులను జాగృతం చేయవచ్చిన కారణ జన్ముడని కొనియాడారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ ,ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య,ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బాణోత్ హరిప్రియ నాయక్,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోరిక సాయిశంకర్ నాయక్, కోరం సురేందర్ జిల్లా కాంగ్రెస్ నాయకులు,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ,కొత్తగూడెం ఎస్పీ బి.రోహిత్ రాజ్ ,బి. రాహుల్ ఐటీడీఏ పిఓ, భద్రాచలం,శైలేందర్ సింగ్ ,శ్యామ్ కిరణ్,సిద్దార్థ మహంతి, టేకులపల్లి సీఐ బత్తుల సత్యనారాయణ, ఎంపీడీవో మల్లీశ్వరి, ఎమ్మార్వో వీరభద్రం, ఎస్సై ఆలకుంట రాజేందర్ తదితరులు పాల్గొంటారని వారు తెలిపారు.

# ఈ రోడ్డు ఎప్పుడు వేస్తారు..

♦ బిఆర్ఎస్ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు





**చర్ల, ఫిబ్రవరి 14:(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో శనివారం చర్ల బస్టాండ్ నుండి కాలేజీ వరకు ఉన్న రోడ్డును ఎప్పుడు వేస్తారు మహాప్రభో అని చర్ల బిఆర్ యస్ పార్టీ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు ఆవేదన వ్యక్తంచేశారు . ఈ రహదారి నిర్మాణం కోసం గతంలో రెండు సార్లు బిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నాలు చేసారు అని అధికారులు కానీ ప్రజాప్రతినిధులు కాని పట్టించుకునే నాథుడే లేడు అని ఈ రోడ్డు నిర్మాణానికి 2025 జనవరిలో 1 కోటి 10 లక్షల రూపాయలు మంజూరు చేశా రు అని అన్నారు .పంచాయతీ ఎన్నికలకు ముందు హడావుడిగా ఎమ్మెల్యే ఆగస్టు లో శంఖుస్థాపన చేసారు అని 2 వ సంవత్సరం అడుగు పెట్టిన ఈ రహదారి నిర్మాణం పనులు మొదలు కాలేదు అని ఈ రహదారి మీద అనేక గిరిజన గ్రామాల ప్రజలు ప్రయాణం చేస్తున్నారు అని కాలేజీ విద్యార్థులు దేవాలయలకు వెళ్లే ప్రజలు లక్ష్మికాలని దేవనగరం దోసిల్లపల్లి పెద్దమిడిసిలేరు తిప్పాపురం గ్రామస్తులు ప్రయాణం చేస్తున్నారు అని అనేక గోతులతో పాడై ఉండుట వలన టూ వీలర్స పై ప్రయాణం చేసేవారు పడిపోతున్నారు అని అన్నారు .దీనికి తోడు గ్రావెల్ తోలే లారీల వలన ఉన్న రోడ్డు పాడైపోతుంది అని అక్కడ ప్రజలకు రాత్రులు నిద్ర పట్టడం లేదుఅని ఇప్పటికే భద్రాచలం నుండి చర్ల ప్రయాణంలో లారీల వలన రహదారి అంతా గోతుల పడి దుమ్ము దూళీతో నిండి పోయింది అని అభివృద్ధి జరకపోగా ప్రజలకు రోగాలు దగ్గు గొంతు ఇన్ఫెక్షన్ బాగ అభివృద్ధి చెందాయి అని అన్నారు .అనేక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి అని గత 4 రోజుల క్రితం ఈ గోతుల వలన లక్ష్మినగరం వద్ద లారీ కింద పడి ఒక మహిళ మృతి చెందింది అని ఆదివారం రాత్రి శివరాత్రి సందర్భంగా గిరిజన గ్రామాల నుండి వేలమంది తేగడ చర్ల దేవాలయాలను సందర్శించడం జరుగుతుంది అని ఈ గోతుల వలన లారీల వలన ప్రమాదాలు జరగవచ్చు అని వెంటనే ఈ రహదారి వేయించి అలాగే భద్రాచలం నుంచి చర్ల వరకు గోతులు మరమ్మత్తులు చేసి వాటిని పూడ్చాలని లేనిచో మరోసారి బిఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా చేస్తామని అన్నారు .

# వనవాసీ విద్యార్థులకు బెడ్స్ వితరణ





**చర్ల, ఫిబ్రవరి 14 :(ప్రజా జ్యోతి) :** చర్ల మండలంలో శనివారం వనవాసి పరిషత్ కి అటవీశాఖ సెక్షన్ అదికారి ఇందుర్తి రాజేష్ సోదరుడు అమెరికాలో సాఫ్ట్ వేర్ ఉద్యోగులుగా విదులు నిర్వహిస్తున్న ఇందుర్తి రాహుల్ – సుధారాణి దంపతుల కుమారుడు రోహన్ జన్మదినం సందర్భంగా రూ. 15 వేల విలువచేసే ఆరు బెడ్స్, విద్యార్దులకు భోజనం, సెక్షన్ అదికారి రాజేష్ విద్యార్దులకు నోట్ పుస్తకాలు, పరీక్ష ప్యాడ్స్, పెన్నులు, పెన్సిల్స్, స్వీట్స్, కారా అందచేసారు. ఈ సందర్భంగా కొమరం భీం విద్యార్థి నిలయ కార్యదర్శి జవ్వాది మురళీ కృష్ణ అద్యక్షతన జరిగిన సమావేశంలో రాజేష్ విద్యార్దులను ఉద్దేసించి మాట్లాడుతూ విద్యార్థులు తమ నమ్మకానికి అనుగుణంగా చదువులను సాగించి ఉన్నత స్థితికి చేరుకోవాలని చదువులతో పాటు క్రమశిక్షణ అందించి విద్యార్థులకు వనవాసి కళ్యాణ పరిషత్ భరోసా కల్పించడం సంతోషకరమని పేర్కొన్నారు. ఇక్కడి విద్యార్థుల క్రమశిక్షణ ప్రతిభను గమనించిన తన సోదరుడు రాహుల్ దంపతులు గత జనవరిలో పదివేల రూపాయల వితరణతో గ్రైండర్ ను వనవాసికి బహూకరించారని, ఇదే క్రమంలో మరోమారు విద్యార్థుల అవసరాలను గుర్తించి వారు నిద్రించేందుకు బెడ్స్ అందజేస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థులు దాతల నమ్మకాన్ని వమ్ము చేయకుండా చదువులపై దృష్టి సారించాలన్నారు. ఒక సామాన్యుడు ఉన్నత ఉద్యోగం పొందితే వారిని గౌరవిస్తామని, ఈ గౌరవం చదువుల ద్వారా లభించిన ఉద్యోగంతోనే వచ్చిందన్న విషయాన్ని గమనించాలని విజ్ఞప్తి చేశారు. జీవితంలో ఎదిగేందుకు ఉపయోగపడేది చదివేనని, చదువుల ద్వారా జీవన విధానం మెరుగుపడుతుందని పేర్కొన్నారు. అన్ని సౌకర్యాలు సమకూరినప్పుడే చదువులపై దృష్టి ఉంటుందని ఈ సౌకర్యాలను సమకూర్చడంలో నిలయ కమిటీ విశేషంగా కృషి చేస్తోందని ప్రశంసించారు. విద్యార్థుల సమస్యలను ఎప్పటికప్పుడు గమనిస్తూ వాటిని వేగవంతంగా పరిష్కరిస్తున్నారని అన్నారు. విద్య, జీవన విధానంలో వెనుకబడిన వర్గాల కొరకు సంస్థ పనిచేస్తున్న తీరు అద్భుతం అని వెల్లడించారు. విద్యార్థులను సమాజానికి ఉపయోగపడేలా సంస్థ తీర్చిదిద్దుతోందని, దీనిని గుర్తించిన తాము వితరణలను అందజేస్తున్నామని వెల్లడించారు. వనవాసీ జిల్లా కార్యదర్శి కోరం సూర్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు దాతల మనోభావాలకు అనుగుణంగా చదువుకొని తమ బాధ్యతను నెరవేర్చారని పిలుపునిచ్చారు. సమాజం కొరకు ఆలోచించే సేవా భావం కలిగిన వారు మన మండలంలో ఉండటం సంతోషకరమని గత కొంతకాలంగా విద్యార్థుల చదువులకు దాతలు స్పందిస్తున్న తీరు అద్భుతం అని పేర్కొన్నారు. విద్యార్దులకు అండగా నిలిచి వితరణలు అందిన ప్రతి ఒక్కరికీ పేరుపేరున కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు చదువులపై మరింత శ్రద్ధచూపి వనవాసి సంస్థతో పాటు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్ రవికుమార్, బీట్ ఆఫీసర్ బాలాజి, నిలయ కమిటీ సహ కోశాదికారి వేములపల్లి ప్రవీణ్ బాబు, కమిటీ సభ్యులు లవన్ కుమార్ రెడ్డి, నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్నకుమారి, అటవీశాఖ బేస్ క్యాంప్ సిబ్బంది వెంకటేశ్వరరావు, అశోక్, కార్తీక్, ప్రసాద్ పాల్గొన్నారు.